ANDHRA BHOOMI
SECUNDERABAD, ANDHRA PRADESH
Grams: "BHOOMI"
Phone: Editorial—72127
Office—Three Lines—72126
Regd. H. 309
ఉదయం *
Largest Circulated Telugu Daily Published From The Capital

BIRTHDAY & WEDDING CAKES
Specialists
KARACHI BAKERY
మోజంజాహిమార్కెట్ సికింద్రాబాద్ బ్యాంక్ ఎదురుగా హైదరాబాద్, ఫోన్ 48502

# ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరా శాస్త్రి

నాణ్యతకు దార్యానికి మన్నికకు గుర్తుంచుకోండి
గణేష్ రోలింగ్ షట్టర్స్
తయారు చేయువారు
గణేష్ రోలింగ్ షట్టర్స్ అండ్ ఇంజనీరింగ్ వర్క్స్
1-8-1024 గాంధీనగర్ సికింద్రాబాద్-3 ఫోన్ 77757

సంపుటి : 13 సంచిక 261 * సికిందరాబాద్ 15—7—1973 ఆదివారం * 6 పేజీలు : 14 పైసలు

# మధ్యప్రదేశ్ మంత్రివర్గంనుండి హఠాత్తుగా ఐదుగురు సభ్యుల రాజీనామా

## కాంగ్రెస్ అధ్యక్షవర్గం సలహాతో ముఖ్యమంత్రి ఢిల్లీకి పయనం

### భగవతి, కృష్ణయ్యర్ సుప్రీంకోర్టు జడ్జీలుగా నియామకం

న్యూఢిల్లీ, జూలై 14 (పి టి ఐ)

గుజరాత్ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ పల్లా చంద నటవరలాల్ భగవతిని, కేరళ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ వెద్యనాథపురం రామయ్యర్ కృష్ణయ్యర్‌ను వారు పదవులు చేపట్టే తేదీనుండి ఈ పీఠాల్లో న్యాయమూర్తులుగా నియమించారు.

### పంజాబ్ పి. సి. సి. ప్రధాన కార్యదర్శి రాజీనామా ఆమోదం

చండీగఢ్ జూలై 14 (యు ఎన్ ఐ)

కాంగ్రెసులో మూల కేంద్రీకరణ విషయంలో హరితదండ్ కమిటి అభిశంసనకు గురైన పంజాబ్ పి సి సి ప్రధానకార్యదర్శి శ్రీ ఉజగర్‌సింగ్ రాజీనామాను [illegible] అధ్యక్షుడు వీరభద్రసింగ్ ఆమోదించారు. శ్రీ ఉజగర్‌సింగ్ [illegible] సభ్యుడుకూడా.

### ఐ.జి.గా సలాంఖాన్ పదవీ స్వీకారం

హైదరాబాద్, జూలై 14 (ఎ ఎన్ ఎస్.)

రాష్ట్ర పోలీస్ ఇన్స్పెక్టర్ జనరల్ శ్రీ వి ఎన్ కళ్యాణరావు పదవీ విరమణ చేస్తున్న సందర్భంగా ఆయన గౌరవార్థమై నేడిక్కడ గోషామహల్ స్టేడియంలో పరేడ్‌కు సత్కారాలు జరిపారు

కొత్త ఐ.జి.పి.గా నియమితుడైన శ్రీ మహమ్మద్ అబ్దుల్ సలాంఖాన్‌కు శ్రీకళాజ్యోతి కీడు తన పదవీ బాధ్యతలను అప్పగించారు

### సేథీ నాయకత్వంలో సంపూర్ణ విశ్వాసం ఉన్నట్టు 15మంది మంత్రుల సంయుక్త ప్రకటన

భోపాల్ జూలై 14 (యు ఎన్ ఐ)

మంత్రివర్గంలోని ఐదుగురు సభ్యులు హఠాత్తుగా నమర్పించిన రాజీనామా పత్రాలతోను తన నాయకత్వంలో సంపూర్ణ విశ్వాసం ప్రకటిస్తూ 15 మంది మంత్రుల సంయుక్త ప్రకటనతోను మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ పి సి సేథి నేటి రాత్రి బెయిన్‌లో ఢిల్లీకి వెళ్లారు

"అసంతృప్తి వెలిబుచ్చిన వర్గాలు కల్పిస్తున్న సంక్షోభంలో" కాంగ్రెస్ అధిష్ఠానవర్గం తన పక్షమే వహించగలదని ఆయన ఆశాభావముతో ఉన్నారు.

ఢిల్లీకి బయలుదేరే ముందు విలేకరులతో మాటాడుతూ, గుజరాత్ టీకార్‌లలో పార్టీలో చెలరేగిన అంతఃకలహాలపై ఇటీవల బొంబాయి సభలో ప్రసంగిస్తూ ప్రధాని చేసిన ప్రసంగంవల్ల తనకా ఆశాభావం కలిగినట్లు ఆయన పేర్కొన్నారు.

ఐదుగురు మంత్రుల రాజీనామాలను తాను గవర్నర్‌కు పంపలేదనీ కాంగ్రెస్ అధిష్ఠానవర్గానికి నివేదించి సలహాపొందే వరకు తాత్కాలికంగా చేయదలుచుకోలేదని శ్రీ సేథి అన్నారు

పక్షాకా మంత్రి శ్రీ చంద్ర ప్రతాప్ తివారి పరిశ్రమలమంత్రి శ్రీ పరమానంద్ భాయ్‌పటేల్, కార్మికశాఖ మంత్రి శ్రీ విర్ల సాహబ్‌దాస్ మహంత్ సహాయమంత్రులు శ్రీ ఝుమక్‌లాల్ బెహాండియా, తుమన్‌లాల్ తమ రాజీనామాలను బారాహదుల ద్వారా ముఖ్యమంత్రికి పంపించారు

ఈ ఐదుగురు మాజీ ముఖ్యమంత్రి శ్రీ డి పి మిశ్రా గ్రూప్‌కు చెందినవారని శ్రీ సేథి విశ్వసిస్తున్నారు

తన మంత్రివర్గంలో తనపట్ల విశ్వాసం ప్రకటించినవారే కాక తనకు పూర్వం ముఖ్యమంత్రిగా ఉన్న శ్రీ శ్యామ్‌చరణ్ శుక్లా అభిమానులు కూడా ఉన్నారని ఆయన ఒప్పుకొన్నారు

వారిలో కొంత హఠాత్తుగా రాజీనామాలు సమర్పించడానికి పేరణ గురించి ప్రశ్నించగా "తిరుగుబాటువర్గంవారు పారలిచిన సంతకాలు ఉద్యమం అంతగా ఫలించకపోవడంతో పరిస్థితిని వివరించి వారిలో కొందరిని నేను శాంతింపజేశాను"అని ఆయన అన్నారు.

తిరుగుబాటువర్గీయులు మేళాగాళ్లు సభ్యుల సంతకాలు సేకరించగలిగిఉంటే, తన వ్యతిరేకులైన మంత్రులు ఈ విధంగా రాజీనామా చేయవలసిన అవసరం ఉండేదికాదనీ అసంతుష్టులతో వారు ఢిల్లీకి వెళ్లి ప్రధానికి నివేదించి ఉండేవారని ఆయన అన్నారు

తనపై తిరుగుబాటువర్గంవారి అసంతృప్తికి కారణాలు తనకు తెలియవని ఆయన అన్నారు,

ప్రధాని సలహాను పాటిస్తానని ఆయన అన్నారు

### రాష్ట్రానికి మరి 6 లక్షల కేజీల నూలు కేటాయింపునకు కేంద్ర మంత్రి ఛగోపాధ్యాయ హామీ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 14

చేనేత పరిశ్రమకు నిధు కేటాయింపును హెచ్చింపవలసిన అవసరం ఉన్నదని రాజీవ్యశాఖ మంత్రి శ్రీ డి పి ఛటోపాధ్యాయ నేడిక్కడ అన్నారు

ఆంధ్రప్రదేశ్ చేనేత పారిశ్రామిక సహకార సంఘ ప్రథమ మహాసభలో ప్రసంగిస్తూ ఈరంగానికి కేటాయించినది స్వల్ప మొత్తమైనా పూర్తిగా అందకపోవడం విచారకరమని ఆయన అన్నారు కేవలం ప్రభుత్వమే ఈ పరిశ్రమకు తోడ్పడజాలదనీ చేనేత పారిశ్రామిక సహకార సంఘాలుకూడా ఆదుకోవాలనీ ఆయన అన్నారు

నూలు కంట్రోల్ ఉత్తర్వు విషయం ప్రసావిస్తూ నూలుకొరతవల్ల, తత్ఫలితంగా దాని ధర విపరీతంగా పెరగడంవల్ల కేంద్ర ప్రభుత్వం ఈ చర్య గైకొనవలసివచ్చిందని ఆయన వివరించారు అది పేద్దలకు చేనేత పారిశ్రామికులకు ప్రయోజనకరమని ఆయన అన్నారు అయితే ఈ విధానం అమలుజరపడంలో కొన్ని అవరోధాలు ఏర్పడినవనీ దానివల్ల కలిగిన ఇబ్బందులను తొలగించగలమనీ ఆయన అన్నారు

1978 సెప్టెంబర్‌లో అంతమయ్యే మూడునెలల కాలానికి రాష్ట్రానికి అదనంగా ఆరు లక్షల కిలోగ్రాముల నూలు లభించగలదని ఆయన ప్రకటించగా సభికులు హర్షధ్వానాలు చేశారు నూలు కేటాయింపు తక్కువగా ఉన్నదంటూ అన్న రాష్ట్రాలు విర్యాదు చేస్తున్నాయని అందుబాటులోఉన్న నూలును సరఫరా చేయడానికి ప్రభుత్వం యత్నిస్తున్నదనీ ఆయన అన్నారు

రాష్ట్రంలోని చేనేత పరిశ్రమ గురించి రాష్ట్ర అధికారులతో మంత్రి శ్రీ ఛటోపాధ్యాయ చెక్‌స్టైల్ కమిషనర్ చర్చలు జరిపారు వారి సమస్యలను పరిష్కరించడానికి సర్వవిధాలా కృషిచేయగలమని ఆయన అన్నారు

చేనేతలను తొలగించి సరసమైన ధరలకు నూలు సరఫరా చేయడానికై నూలు మిలులను కొనియందేయాలని రాష్ట్ర మాజీ

(మిగతా 2వ పేజీలో)

### ఏకాబి పాయ సాధన యత్నాలు విఫలంకాగా

## గుజరాత్ ముఖ్యమంత్రి ఎంపికకై రహస్య బ్యాలట్ ద్వారా వోటింగ్

### ఫలితం సోమవారంనాడు ఢిల్లీలో ప్రకటన

గాంధీనగర్ జూలై 14 యు ఎన్ ఐ

శ్రీ మనశ్యామ్ ఓరూస్థానే గుజరాత్ ముఖ్యమంత్రి పదవికి పోటీచేసిన శ్రీచిమన్‌భాయ్‌పటేల్ శ్రీ కాంతిలాల్ మిస్త్రీలలో ఎవరికి అనుకూలంగా అధికస భ్యులుంటారు అనే విషయం కాలేదని ఎ ఐ సి సి పరిశీలకుడుగా ఈ ఎంపికను పర్యవేక్షించిన విదేశాంగమంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ నేడిక్కడ వ్యక్తం చేశారు

గుజరాత్ లెజిస్లేచర్ కాంగ్రెస్ పార్టీ నూతన నాయకుని ఎంపిక బాధ్యత మళ్ళీ కేంద్ర నాయకత్వంపైననే పడినది ఈ విషయంలో కాంగ్రెస్ శాసనసభ్యులందరి అభిప్రాయాలను స్వయంగా తెలుసుకొన్న శ్రీ స్వరణ్‌సింగ్ రేపు ఢిల్లీకి తిరిగి వెడుతున్నారు

రహస్య బ్యాలట్ ద్వారా 'ఏకాభిప్రాయ ఎన్నిక' తరంగం అనంతరం విలేకరులతో మాట్లాడుతూ, దృఢంగా వ్యవహరించడానికి ప్రజలకు పార్టీ ఇచ్చిన వాగ్దానాలను అమలుజరపడానికి వీలుగా రాష్ట్రపార్టీ సమస్యతను పరిష్కరించేందుకు తోడ్పడేలా "సమదిగంతరణను" పూనించడం కాంగ్రెస్ అధిష్ఠానవర్గానికి ఇప్పుడు సాధ్యంకాలేదని శ్రీ స్వరణ్‌సింగ్ అన్నారు

నిన్న ఇక్కడికి వచ్చిన శ్రీ స్వరణ్‌సింగ్ సుమారు 12గంటలు సేపు పార్టీ శాసనసభ్యుల అభిప్రాయ సేకరణలో గడిపారు

నూతన నాయకుని ఎంపిక విషయంలోనేకాక పార్టీ ఎన్నికల ప్రణాళికను అమలు జరపడానికి పార్టీ వ్యవహరించవలసిన పద్ధతిగురించి కూడా సభ్యులు తమ అభిప్రాయాలను అధిష్ఠానవర్గం తరఫున వచ్చిన పరిశీలకునికి తెలిపారు

బ్యాలట్ పెట్టెను తాను ఢిల్లీకి తీసుకుపోతున్నాననీ సోమవారంనాడు దానిని తెరచి, ఎన్నికఫలితం ప్రకటించడం జరగగలదనీ శ్రీ స్వరణ్‌సింగ్ అన్నారు

ఆయా అభ్యర్థులకు లభించిన వోట్ల వివరాలు ప్రకటించారా అని ప్రశ్నించగా తాను అలాగే ఉద్దేశించానని ఆయన అన్నారు వోట్ల లెక్కింపు సమయంలో అభ్యర్థులు అక్కడ ఉండాలా అని ప్రశ్నించగా "వారిని సన్నిహితులుకోనివ్వండి" అని ఆయన అన్నారు

రెండు ప్రత్యర్థివర్గాల అభ్యర్థుల మధ్య ఏకీభావ సాధనలో తాను విఫలమైనప్పటికీ రహస్య బ్యాలట్ ద్వారా 'ఎన్నికకు' తాను నిర్ణయించినట్టు ఆయన తెలిపారు

గుజరాత్ విధానసభ సభ్యులు పార్లమెంటు సభ్యులతో చర్చల అనంతరం, పరిస్థితిగురించి తనకు కలిగిన అభిప్రాయాన్ని ఇద్దరు అధ్యక్షులకు తెలిపారు

తమ అనుయాయులను సంప్రతించాలని భారతభూషణ్ శిలిపారు తిరిగి మధ్యాహ్నం 1 గంటకు వారు ఆయనను కలుసు

(మిగతా 2వ పేజీలో)

### బంగ్లాదేశ్ పట్ల అమెరికా వైఖరిలో మార్పు

ఢాకా జూలై 14 యు ఎన్ ఐ)

ఇటీవల అమెరికా పర్యటన అయిదా, బంగ్లాదేశ్ పట్ల అమెరికా ధోరణిలో మార్పును సూచిస్తున్నదని ఇక్కడి రాజకీయ వర్గాలవారు భావిస్తున్నారు

అస్వస్థతగా ఉన్న కారణంగా నిక్సన్ ఢిల్లీకు కలుసుకోవడానికి వీలుపడదని అధికారికంగా ప్రకటించినప్పటికీ భారత-పాక్ చర్చలకు ముందు పాకిస్తానుకు ఏమీ హామీలు ఇవ్వడం అమెరికాకు ఇష్టంలేదని పరిశీలకులు అనుకొంటున్నారు

ఈ పరిణామం బంగ్లాదేశ్‌కు అనుకూలమని పరిశీలకులు భావిస్తున్నారని అవామీ పార్టీ నాయకుడు షాహిద్ యుజ్జమాన్ అన్నారు

## బి. వి. సుబ్బారెడ్డి ప్రభృతులతో నేడే శ్రీశైలంలో బ్రహ్మానందరెడ్డి చర్చలు

### ఏ యత్నాలుచేసినా చివరకు ఫలితం రాష్ట్ర విభజనేనని చెన్నారెడ్డి వ్యాఖ్య

హైదరాబాదు జూలై 14

ముల్కీ సమస్యపై గత తొమ్మిది మాసాలుగా కొనసాగుతున్న ప్రతిష్ఠంభనను పరిష్కరించడానికి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి ఆంధ్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి తన ప్రయత్నాలు ప్రారంభించారు

ఆంధ్ర కాంగ్రెసు వేర్పాటువాదులతో చర్చలు జరపడానికి ఆయన నేడు మధ్యాహ్నము ఇక్కడినుండి కారులో శ్రీశైలయ్యల్దేరారు శ్రీయుతులు ఎం చెన్నారెడ్డి వి కృష్ణమూర్తి నాయుడు ఆయన వెనకాలే ఓ గంట తర్వాత బయల్దేరారు

నగరానికి 220 కిలోమీటర్ల దూరంలో రాయలసీమలోని కర్నూలుజిల్లాలోని పవిత్ర కృష్ణానది తీరంలోగల పుణ్యక్షేత్రంలో జరుగుతున్న ఈ చర్చలకు విశేష ప్రాధాన్యం కలదని తెలుస్తున్నారు

వేర్పాటును కోరుతున్న ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెస్ కార్యాచరణసమితి అధ్యక్షుడు శ్రీ బివి సుబ్బారెడ్డి తమ స్వగ్రామమైన కోయిలకుంట నుండి బయల్దేరి సాయంకాలానికల్లా శ్రీశైలం చేరుకుంటారు

జూలై 12న ఢిల్లీనుండి ఇక్కడికి చేరుకున్న దారద్య శ్రీ బ్రహ్మానందరెడ్డి భిన్నదృక్పథాలుగల వివిధ నాయకులను కలుసుకొని చర్చలు జరుపుతున్నారు కాంగ్రెసులోని వేర్పాటువాదులు, సమైక్యవాదులు అంధ్ర పార్టీ అధిష్ఠానవర్గం నిర్ధరయానికట్టుబడి ఉండాలని ఆ నిర్ణయాన్ని అమలుపరచడంలో సహకరించాలని ఆయన కోరుతున్నారని అభిజ్ఞ వర్గాలద్వారా తెలియవచ్చినది

సమైక్యతా మార్గంలోగల అవరోధాలను తొలగిస్తూ ఉభయ ప్రాంతాల ప్రయోజనాలనూ కాపాడాలన్న ఉద్దేశంతో రూపొందించిన కేంద్ర పతిపాదనలు ఇంకా పరిశీలనలో ఉన్నాయని కూడా అభిజ్ఞవర్గాలవారు తెలుస్తున్నారు

శ్రీ బ్రహ్మానందరెడ్డి రేపు మధ్యాహ్నం శ్రీశైలంనుండి తిరిగి వస్తారు జూలై 17 దాకా నగరంలోనే ఉంటారు

ఢిల్లీ వెళ్ళడానికి ముందు తెలంగాణ కాంగ్రెస్ ఫోరం అధ్యక్షుడైన డాక్టర్ ఎం చెన్నారెడ్డిని ఆయన కలుసుకుంటారు

ఎవో ఎవో ఏ పర్యవసానాలు తీసుకువస్తాయో రాష్ట్రవిభజనకే దారితీసే దశ వచ్చేసిందని డాక్టర్ చెన్నారెడ్డి నేడిక్కడ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ అన్నారు తిన్నగా సక్రమ మార్గాన్ని అనుసరిస్తారా లేక దొంక తిరుగుడుగా అప మార్గాన్ని అనుసరిస్తారా అనేదే ప్రశ్న-అని శ్రీ చెన్నారెడ్డి అన్నారు

## కమలాపతి త్రిపాఠీని తొలగించాలని అభ్యర్థన

### రెండువర్గాలకు చెందిన తెరుగుబాటుదారుల సంయుక్త సమావేశం

లక్నో జూలై 14 పి టి ఐ

ఉత్తర ప్రదేశ్ కాంగ్రెస్ శాసనసభ్య పార్టీ నాయకత్వంనుండి శ్రీ కమలాపతి త్రిపాఠిని తొలగించాలని రెండు ప్రధాన తిరుగుబాటు వర్గాలు కోరినవి ఒక వర్గానికి శ్రీ సాలిగాం ప్రసాద్ మరోవర్గానికి ఠాకూర్ రాజేంద్ర కుమారీ బాజపాయీ నాయకులు

ఈరెండు వర్గాలు నాడూరాలిసిన్నట్టు కాకుండా పార్లమెంటు సభ్యులు శ్రీ ఎస్ పి ఎన్ శ్రీ తలోకిసి కలిసి ఒక గుర్తుకు వచ్చారు

ఇలియ వర్గాల సంయుక్త సమావేశం నేడిక్కడ జరిగింది అస్వస్థత కారణంగా డాక్టర్ రాజేంద్ర కుమార్ సమావేశానికి హాజరు కాలేదు

ఆయన సమర్థకులు మాత్రం సమావేశంలో పాల్గొన్నారు మొత్తం 89 మంది శాసన సభ్యులు సమావేశానికి హాజరైనారు.

శ్రీ త్రిపాఠీ మంత్రి వర్గంలో ఉన్నవారు కూడా నేడు మొదటి సారిగా తిరుగుబాటుదారులతో పచ్చిరారు ఆ మా ఎస్టేట్ మంత్రులు ఇద్దరిలో ఒకరు శ్రీ శాంసు [illegible] ఉపాధ్యాయ మరొకరు శ్రీ రాంఛాజా పటేల్

### త్రిపాఠీ అభ్యంతరం

తిరుగుబాటు దారులు సమావేశం ఏర్పాటు చేయడం పట్ల శ్రీ త్రిపాఠీ తన అభ్యంతరం తెలిపారు సమావేశం ఏర్పాటు చేయడానికి అధికారి ప్రధాని దగ్గరికి వెళ్లి [illegible] తెలుపుకోవలసిందని ఆయన అన్నారు

## నేటి కాంగ్రెస్ నిజమైన సోషలిస్టుపార్టీ కాదు

### ప్రజలంతా ప్రత్యక్షసంబంధంగల సంస్థనిర్మాణానికి నగర కార్యకర్తలకు కేంద్ర మంత్రి ఉద్బోధ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు జూలై 14

కాంగ్రెస్ కార్యకర్తలు నిజమైన శక్తి మంతమైన సోషలిస్టుపార్టీని నిర్మించాలని ప్రజలకు పార్టీలో భాగస్వామ్యం కలిగించాలని కేంద్రవాణిజ్యమంత్రి శ్రీ డి పి ఛటోపాధ్యాయ నేడిక్కడ పెద్దిట్లు సి ఎం కాంగ్రెస్ కార్యకర్తలనుద్దేశించి మాట్లాడుతూ ఉద్బోధించారు

"మనపార్టీ నిజమైన సోషలిస్టుపార్టీ ఎలా ఉండాలో అట్లాగేదని" ఆయన అన్నారు

అసలు విజ్ఞులైన సీనియర్ కాంగ్రెసు వాదులు మంత్రి పదవులను ఆశించడం దురదృష్టకరమని చెప్పి మంత్రి పదవులకు అర్హులు కారని శాసనసభ్యులు, పార్లమెంటుసభ్యులు ఎదురుచూస్తారని ఆయన ప్రశ్నించారు

అసంతృప్తి చెందినవారు తిరుగుబాటు దారులు కావడంకోసం వచ్చిన మంత్రులతో చేరడంవల్ల మంత్రివర్గాలు పడిపోతున్నాయని ఆయన అన్నారు

పార్టీ ఎల్లప్పుడూ ప్రజలతో సంబంధం కలిగిఉంటూ వారి ఇబ్బందులను పాలకవర్గాలకూ పతిబింబిస్తూ ఉండే అసంతృప్తి వాదులైన శాసన సభ్యులు మంత్రి వర్గాన్నే మి చేయలేరని ఆయన అన్నారు పార్టీ బలహీనంగా ఉండేనే ముఠాలు వర్గాలు ఏర్పడుతుంటాయని తూడా ఆయన అన్నారు

సమావేశానికి రాష్ట్ర ఐ ఎన్ టి యు సి కార్యదర్శి కె యం ఖాన్ అధ్యక్షత వహించారు నిజానికి కాంగ్రెస్ కోశాధికారి కేంద్ర మంత్రి స్వాగతం చెప్పారు ఐ ఎన్ టి యు సి నాయకుడు శ్రీ టి ఎన్ జీరాజన్ వందన సమర్పణ చేశారు

## "ప్రజలకు సమ్మతంకాని ఏపరిష్కారమైనా సఫలం కాబోదు"

### బెజవాడ పాపిరెడ్డి హెచ్చరిక

(ఆంధ్రభూమి ప్రతినిధి)

"అసంతృప్తి సమస్యకు గురించిన భ్రమలతో" కాంగ్రెస్ నాయకులు మరొక సారి అవకతకలగా వ్యవహరించబోరని ఆశిస్తున్నట్టు రాజ్యసభ సభ్యుడు శ్రీ బెజవాడ పాపిరెడ్డి నేడిక్కడ పకటించారు

ఆంధ్రప్రదేశ్ ప్రజల అభిమతాన్ని తీర్చివేయకపోతే ఏపరిష్కారపరకమైనా దానిని "దిలామణి చేయడానికి యత్నించే వారెవరినా" సవలంబాలోదని శ్రీ పాపిరెడ్డి అన్నారు

ఆంధ్రప్రదేశ్ సమస్య పరిష్కారానికి కేంద్ర నాయకులు అనుసరిస్తున్న వైఖరి ఇతర రాష్ట్రాలలోవారి పద్ధతులతీరులోనే ఉన్నట్టుకనిపిస్తున్నదని ఆయన అన్నారు. "ఎంతోమంది ప్రాణాలను బలిగొనిచిన కారణంగా" ఈ సమస్య భిన్నమయినదని వారు గమనించలేపోతున్నారని ఆయన అన్నారు

ఆ దుడేత ఏపరిష్కారమయినా, ప్రజలందరూ కాకపోయినా పక్షపాతి అందరయినా అంగీకరించేదిగా ఉండాలని ఆయన అన్నారు

కేంద్రం నియమించిన ముఖ్యమంత్రులు బీహార్ గుజరాత్ రాష్ట్రాలలో పార్టీఅంతఃకలహాలవల్ల పదవీచ్యుతులుకాగా ఆంధ్రప్రదేశ్‌లో మంత్రివర్గం పక్షాసంకల్పంవల్ల పతనమైనదని ఆయన అన్నారు.

## నగర ప్రజలకు అన్యాయం జరగని రీతిలో పరిష్కారం

### అంజయ్య ప్రభృతుల విజ్ఞప్తి

హైదరాబాద్ జూలై 14 (యు ఎన్ ఐ)

రాష్ట్ర సమస్యపై ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీతో నేనిచ్చిన మాటకు కట్టుబడి ఉంటామని తెలంగాణాకు చెందిన ముగ్గురు మాజీ ముఖ్యమంత్రులు శ్రీయుతులు టి అంజయ్య కె విజయభాస్కరరెడ్డి, ఎం అర్ శ్యామరావు నేడిక్కడ అన్నారు అయితే రాష్ట్రరాజధానిలో నివసించే ప్రజలకు విపరీతమైన అన్యాయం జరగకుండా చూడాలని వారు కేంద్ర నాయకులను అభ్యర్థించారు

రాష్ట్ర సమైక్యతను కాపాడటంకోసం కేంద్ర విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయడం, పెద్ద ఎత్తున ఆర్థికసహాయం, ఉద్యోగావకాశాలు కల్పన మున్నగునవి జాతీయ పరిపాలనలు పచ్చినప్పటికీ, నగర అభివృద్ధికి ముఖ్యంగా పాతబస్తీ అభివృద్ధికి ఏమాత్రం శ్రద్ధవహించకపోవడం చాలా విచారకరమని వారు ఒక సంయుక్త ప్రకటనలో అన్నారు

నగర అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వాగాని, తెలంగాణ జాతీయ సమితిగాని తగినన్ని నిధులు సమకూర్చకపోవడంపట్ల వారు విచారం వెలిబుచ్చారు

## యుద్ధ ఖైదీల సమస్యపై విచారణాధికారం గురించి ప్రపంచ కోర్టుకే సంశయం

### బంగ్లాదేశ్‌కు అప్పగింత నిలిపివేయాలనే పాక్ అభ్యర్థన త్రోసివేత

న్యూఢిల్లీ, జూలై 14 పి టి ఐ యు ఎన్ ఐ

యుద్ధవేళలపై విచారణ జరపడంకోసం 195మంది పాకిస్తానీ యుద్ధఖైదీలను బంగ్లాదేశ్‌కు అప్పగించడం భారతదేశానికి ఇంజక్షన్ ఉత్తర్వు జారీచేయాలన్న పాకిస్తాన్ అభ్యర్థనను పరిశీలించ వ్యాయస్థానం తోసిపుచ్చినది

అసలు ఈ వివాదంలో కోర్టుకు తనకు అధికారం కలదా లేదా అనే విషయాన్ని కోర్టు మొదట నిర్ధారణ చేసుకోవలసి ఉందని హేగ్‌లో పనిచేస్తున్న అంతర్జాతీయ న్యాయస్థానం గత రాత్రి జారీచేసిన ఉత్తర్వులో తెలిపినట్టు ఇక్కడకు అధికారికంగా సమాచారం అందినది

ఈ వ్యవహారంలో పాకిస్తాన్ ఫిర్యాదుపై విచారణ జరిపే అధికారం కోర్టుకులేదని భారతదేశం సవాలుచేసినది

కోర్టు 8-4 వోట్లతో పాకిస్తాన్ అభ్యర్థనను తిరస్కరించినది

భారత-పాకిస్తాన్‌ల మధ్య ఈ నెల 24వ తేదీన జరుగనున్న చర్చల పృష్ఠాంశాలు తన నిర్ధారణను వెలిడిచేయాయి దావేయాలన్న పాకిస్తాన్ విజ్ఞప్తినికూడా కోర్టు 8-4 వోట్లతో నిరాకరించినది వాయిదావేయాలన్న అభ్యర్థన అత్యవసరమైన విషయంకాని కోర్టు పేర్కొన్నది

కోర్టుకు అధికారంకలదనే అంశంపై

(మిగతా 2వ పేజీలో)

ఏజెంటు కావలెను

అదిలాబాద్ పట్టణంలో మా పత్రికలు "దక్కన్ క్రానికల్" మరియు "ఆంధ్రభూమి"ని తమ స్వంతబాధ్యతపై విక్రయించుటకు ఏజంటుగా పనిచేయుటకు విద్యావంతుడైన ప్రముఖుడగు వ్యక్తికావలెను. ఇతర వివరాలకు: సర్క్యులేషన్ మేనేజర్ "ది దక్కన్ క్రానికల్", 88-సరోజినీదేవి రోడ్ సికింద్రాబాద్-500008కు వ్రాయండి

ADMISSIONS FOR FEW SEATS
ONLY FOR THE FOLLOWING COURSES
(CLASSES STARTING FROM 18-7-1973)
GOVT. OF INDIA & UNION STATES—RECOGNISED DIPLOMAS & DEGREES.
BOYS & GIRLS * BY POST & INTERSON EMPLOYED & UNEMPLOYED
Admissions are going on for limited seats for the following courses —
(a) GRADUATESHIP (B E)— AMIE (I) Studentship, Section 'A' in Civil, Mech, Electrical, Chemical, Metallurgical, Mining & Electronics and Communication Engineering
(b) GRADUATESHIP (B E)— Telecommunication (AMIIE) Section A' & B (The college is having its own up-to-date laboratory for practicals with all modern equipments)
(c) GRADUATESHIP (B E) - Aeronautical Engg Part I II & III
(d) GRADUATESHIP (B E) - Electronics & Radio Engg (IERE-UK) (All the above courses are recognised by the Govt of India and all Union States, as Equ to B E or B Tech Degree)
(e) GRADUATESHIP — Automobile Engineering (AMIAE), Student ship, Section A' & B
(f) AMIMI (India) — Diploma Standard in Automobile Engineering (For courses (i) & (k) The College is having its own laboratory for practicals and also approved examination centre)
(g) STATE BOARD OF TECHNICAL EDUCATION A P DIPLOMA:— LCE, LME LEE & LCRE (Entrance and Final Year)
(h) GOVT OF A P DIPLOMAS —Civil Mechanical & Electrical
(i) CITY & GUILDS (London) — Electrical Diploma (LEE), Radio & TV
(j) GOVT OF INDIA —Radio Officers Course
(k) DIPLOMA COURSE IN REFRIGERATION & AIR-CONDITIONING.
ADMISSION QUALIFICATIONS —
SSC or HSC or PUC or B Sc or Diploma Holders with any subjects
FACILITIES OFFERED —
Regular/Morning/Evening classes for Unemployed Employed & Shift-wise students Workshop Training, Library, Sports Hostel facility available & postal students are given facilities to attend our workshop training during vacations
STUDENTS FROM ALL OVER INDIA & ABROAD ARE ON ROLLS
DETAILED PROSPECTUS Rupee three Cash OR Rupees Four by Money Order
THE COLLEGE OF ENGINEERS'
(HIKKADPALLI) HYDERABAD 500 020 (India)
WIPEN CHANDER, AMICE (USA), MIMI, MIBM (I) Officer in-charge,
P N SOMAN B Sc B E MIE (I) Principal.

## పంచాంగం

ఆదివారం, జూలై 15

స్వస్తి శ్రీ చాంద్రమాన ప్రమాదినామ సంవత్సర మాస పూర్ణిమ. సాయంత్రం గం 5-21 నిం॥ వరకు తదుపరి కృష్ణ పాడ్యమి. పూర్వాషాఢ మధ్యాహ్నం గం 12-02 నిం॥ వరకు తర్వాత ఉత్తరాషాఢ వర్జ్యం రాత్రి గం 8-55 నిం॥ నుండి గం 10-42 నిం॥ వరకు

ఉదయము ప్రయాణములకు, ఉద్యోగ ప్రయత్నములకు, స్పెక్యులేషన్‌కు శ్రీరంగ సంబంధ విషయములకు గృహప్రతిష్ఠయందు మార్పులకు, వ్యాపారసంబంధ విషయములకు శుభము

మధ్యాహ్న పాయం సమయములు వ్యాపార సంబంధ విషయములకు, గృహములకు కొనగోలు చేయుటకు, ప్రయాణములకు, ఉద్యోగ ప్రయత్నములకు స్పెక్యులేషన్‌కు, విహారంగ సభలకు శుభము

వ్యాపారరంగం - వెండి బంగారములు, స్థాకులు షేర్ ధర హెచ్చును నూనెలు నూనెగింజలు, ప్రతి, జనపనార, యథాతథముగా నుండును

ఆంధ్రభూమి

ఆదివారం 15, జూలై 1973

## పులోగమిస్తున్న తిరుగుబాటుతత్వం

తిరుగుబాటు అనే ప్రగతి పథంలోకి ఒకొక్క కాంగ్రెస్ రాష్ట్రమే వచ్చి చేరుతూంటే నాలుగిండితోపాటు ముందుకు రావాలని తక్కిన రాష్ట్రాలకు అనిపిస్తుందిగాని, వెనుకబడాలని ఉంటుందా?- తిరుగుబాటే అభ్యుదయమని కాంగ్రెస్ మాన్యులందరూ నిశ్చయించాక, ఇంక జాప్యం కుదరదు- అందుకే మధ్యప్రదేశ్‌లో తిరుగుబాటు కాంగ్రెస్ మంత్రులు ఐదుగురు నిన్న తమ పదవులకు రాజీనామా యిచ్చేస్తూ, త్యాగ పత్రాలను హుటాహుటిగా ముఖ్యమంత్రి శ్రీ సేథీగారికి ప్రత్యేక వాహకుడి ద్వారా పంపించారు:-అనంతరం "యీ జగమూ తిరుగుబాటు మయమూ" అని పరవశంతో గళమెత్తి గానంచేసి ఉంటారు. సందేహం లేదు.- "పదండి ముందుకు; పదండి తోసుకు; దించండి ముఖ్యమంత్రుల్ని, మార్చండి మంత్రి వర్గాల్ని!" అంటున్నారుకాంగ్రెస్‌తిరుగుబాటుదారులు:-మధ్యప్రదేశ్‌లో కొంతకాలంనుండి తెరవెనుక ఏదో జరుగుతున్నదని వార్తలు బహుళంగా వెలువడుతూ వచ్చాయి:- శ్రీ సేథీగారి కుర్చీకి చలనం వచ్చిందనీ, ఆయన దిగడం ఖాయమనీ, అంచనా వేశారందరూ:- ఐతే వాన రాకడ ఎప్పుడో ముందుగా ఎవరికీ తెలియదన్నట్లు, కాంగ్రెస్ రాష్ట్రాలలో కాంగ్రెస్ మంత్రులే ఏ క్షణంలో తిరుగుబాటు చేస్తారో, అమాటకొస్తే ఎందుకు చేస్తారో,- ఎవరికీ తెలియదు.- దేవుడికే తెలియదు:- మానవ మాత్రులకు ఎలా తెలుస్తుంది?- కాంగ్రెస్‌లో నేటి ప్రగతి చిహ్నం తిరుగుబాటు:- వెనుకబడితే ఎలా?- జాప్యం అనలే పనికిరాదు:- అంచేత మధ్యప్రదేశ్ కాంగ్రెస్ మంత్రులు త్యాగపత్రాలు సమర్పించేసి, శ్రీ సేథీని కుర్చీ నుండి దించడానికి సన్నాహాలు ప్రారంభించారు;- అంతా మెరుపుదాడి పద్ధతిలో నడిపించారు- శుక్రవారం రాత్రి మంత్రి శ్రీ పరమానంద భాయ్ [హాస్యం కాదు, ఆయన నిజం పేరే అది] గారి గృహంలో సమావేశమై, రాజీనామాలు చెయ్యాలనే నిర్ణయం తీసుకున్నారట;- ముఖ్యమంత్రి శ్రీ సేథీగారు, క్షమించరాని రెండునేరాలు చేస్తున్నట్లు మంత్రి పంచకంవారు ఆరోపించారు:- (1) తన మంత్రులపట్ల అసమ్మతికంతో వ్యవహరించడం.- (2) శాసన సభ్యుల పట్ల దుష్ప్రవర్తన.- రెండో అభియోగమే స్పష్టంగా బోధపడటంలేదు.- శాసనసభ్యులతో దుష్ప్రవర్తన, అంటే ఏమిటి?- సేథీగారు అలాంటి ఆకతాయి పనులు చేస్తూంటే ఏం దారి?- ఆయన్ని పదవినుండి దించితీరాలి:- ప్రస్తుతం సంచారంలో ఉన్న మరి కొందరుమంత్రులు సైతం సంచారానంతరం రాష్ట్ర రాజధాని చేరుకోగానే రాజీనామా చేస్తారని తిరుగుబాటువర్గం ప్రతినిధి ఒకరు ప్రకటించారు:- ఔను మరి, సంచారం మధ్యలో ఎక్కడో ఉంటూ రాజీనామా చేస్తే కొన్ని యిబ్బందులు వస్తాయి:- సంచారం సుఖంగా ముగించుకున్నాకనే రాజీనామా చేయడం మంచిది:- మొత్తంమీద తిరుగుబాటుదారుల కార్యక్రమం చురుగ్గా సాగుతోంది:- నిన్న ఉదయం ఐదుగురు మంత్రులు రాజీనామాచేశారు వెన్వెంటనే అసెంబ్లీ డిప్యూటీ స్పీకరు శ్రీ నారాయణప్రసాద్ శుక్లాగారు ఢిల్లీ ప్రయాణం కట్టారట:- రాష్ట్రంలో ఏర్పడిన తీవ్ర సంకటస్థితి గురించి కేంద్ర హోమ్‌మంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్‌గారికి సరిగా తలకెక్కేటట్లు వివరిస్తారట:- రాష్ట్రానికి సంకటస్థితి వచ్చేనేంగాక, తిరుగుబాటుదారులు ఆనంద సాగరంలో మునిగి తేలుతున్నారుకదా?- అంతేచాలు - వాళ్ళకి త్వరలోనే విజయం కలగాలని దేశప్రజలందరూ మనసారా కాంక్షిస్తున్నారు:- వాళ్లు మధ్యలో వెనుకంజ వేసే మాతం దేశానికి నిరాశ తప్పదు?- వాళ్ళు విజయం ద్వారానే దేశకల్యాణం సాధ్యమవుతుంది:- విజయోస్తు తిరుగుబాటుదారులారా! మీ స్వైర విహారానికి తిరుగులేదు

నిన్న కాక మొన్న బీహార్ కాంగ్రెస్ తిరుగుబాటుదారులు దేశప్రజలందరి ప్రశంసలనూ అందుకున్నారు:- గుజరాత్ తిరుగుబాటుదారులు అంతకంటే ఆదర్శమూర్తులు, మహా ప్రజాసామ్య, మహా ప్రగతివాదులు:- "నెభాష్!- తిరుగుబాటంటే అలా ఉండాలి.- ఏమి సంతగోలు, ఏమి దేవల బజారు ఏమి వైభవం!" అని మెప్పులనందుకున్నారు:- ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా, ఉత్తరప్రదేశ్ - మూడు రాష్ట్రాలు ప్రస్తుతం రాష్ట్రపతి పరిపాలనలో ఉన్నాయి:- పరిణామ కారణాలు వేర్వేరు:- ఐతేనేమి ప్రగతి రాజకీయపథంలో, పదవీ వ్యామోహాదర్శంలో చరిత్ర సృష్టించాయి కదా!- అక్కడికి ఐదు రాష్ట్రాలైనాయి.- నిన్న మధ్యప్రదేశ్ కూడా ప్రగతి కాంతి పథంలోకి ప్రవేశించింది!- దేశంలో యీచుమించు సగభాగం యిలా "అభ్యుదయ-అరాచకాన్ని" వరించి హాయిగా ముందుకు సాగుతూంటే, దేశ దురదృష్టవశాతూ యింకా తటపటాయిస్తున్నాయి తక్కిన రాష్ట్రాలు.- అంత సభ్యత్వమా?- వెనుకబడిన తనమా:- ప్రగతివాదులు నవ్విపోరా!- ఉదాహరణకు మైసూరు రాష్ట్రాన్ని తీసుకుందాము - అక్కడి తిరుగుబాటుదారులు యింకా ఎందుకు తటపటాయిస్తున్నారు?- ఆ మధ్య వాగ్దానం చేశారు:- శ్రీ దేవరాజ్ ఉర్స్‌గారి ముఖ్యమంత్రి పదవి నిధిగా ఊడగొడతామని దేశానికి ఆశ కల్పించారు:- మైసూరులో ఏ క్షణంలోనైనా మంత్రివరం కూలిపోతుందని దేశం వెయ్యి కన్నులతో ఎదురుచూసింది:- నేటి వరకూ అశాభంగమేకదా!- కనీసం యిప్పటికైనా మైసూరు కాంగ్రెస్ తిరుగుబాటుదారులు కదలాలి - ప్రజలకిచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకుని, మంత్రిమండలిని కూలత్రోయాలి -తక్కిన రాష్ట్రాల్ని చూసైనా నేర్చుకోవాలి కదా?- రాజస్థాన్‌లో కూడా త్వరలోనే తిరుగుబాటు జరుగుతుందని వినిపిస్తున్నాము - శుభవార్తకోసం దేశం ఎదురుచూస్తున్నది.- పోగా మహారాష్ట్ర పంజాబ్ హర్యానా, పశ్చిమబెంగాల్ రాష్ట్రాలలో కాంగ్రెస్ పార్టీలు మరీ వెనుకబడి నుస్థిరతనే భాందనాన్ని కొంతలో కొంత పాటిస్తున్నాయి - అదే విచారకరం.- కాని ఫరవాలేదు - తక్కిన రాష్ట్రాలన్నీ ఒక్క త్రాటిమీద నిలిచే, ఆ నాలుగు రాష్ట్రాలూవచ్చి చేరడం ఎంతసేపు?- కాంగ్రెస్ సృష్టిస్తున్న నవప్రజాస్వామ్యం యిలాగే ప్రగతి పథంలో నడిస్తే త్వరలోనే మొత్తం దేశంలో రాష్ట్రపతి పరిపాలన ఏర్పడే శుభఘడియలు వస్తాయి.- భారత ప్రజాస్వామ్యాన్ని విలక్షణమైన అభ్యుదయ పథంలో నడిపిస్తున్న కాంగ్రెస్‌పార్టీ యిలాగే తనలో తాను తిరుగుబాటుచేస్తూ కుమ్ములాడుకుంటూండాలని దేశప్రజలందరూ వెయ్యి దేవుళ్లకు మొక్కుకుంటున్నారు:- నీతిబాహ్య ప్రవర్తనలో ప్రపంచ చరిత్రలోనే కొత్త అధ్యాయం తెరిచిన కాంగ్రెస్‌వారే దేశానికి శ్రీరామరక్ష - దేశానికి పూర్తి కల్యాణం సాధించడానికి వారు కంకణం ధరించారు.- వారి సంకల్పం దిగ్విజయంగా నెరవేరుతున్నది.

## ఈ వారం గ్రహబలం

(8వ పేజీ తరువాయి)

ఐదిని క్రమక్రమంగా అభివృద్ధి చెందించుకొనగల్గుతారు కోర్టు వివాదాలు స్పెక్యులేషన్ అనుకూలంవలితాలనే ఇవ్వగలవు

### వృశ్చికం

(విశాఖ 4 అనూరాధ, జ్యేష్ఠ నవంబరు 15 నుండి డిసెంబరు 14వరకు)

మంగళ బుధ వారాలలో మీరు తలపెట్టుకున్న కార్యక్రమాలలో కొన్ని మాత్రం విజయవంతం కాగలవిలున్నది కాని మీరు మీ ఆశయసిద్ధికి నిర్విరామంగా కృషి చేయక తప్పదు ప్రస్తుతం మీకు ఎవరి సహాయాన్ని అర్థించినా వెంటనే ఏమీ ప్రయోజనం లేకపోవచ్చు మీకు సహాయపడగల సన్నిహిత మిత్రులైతం అందుబాటులో లేకుండాపోయే సూచనలున్నాయి తప్పక మీదేశికి అందుతుందని ఎదురుచూసినదబ్బు సకాలంలో లభించక మీరు కొంతఇబ్బందిని ఎదుర్కొంటారు ఖర్చులు చాలాహెచ్చుగా ఉంటాయి మీరీవారంలో తలపెట్టుకున్న ప్రయాణాలు ప్రయోజనకరం కాకపోవు వృత్తులు వ్యాపారాలలో ఏవో చిక్కుపరిస్థితులు ఎదురౌతూనేఉంటాయి ఉద్యోగంలో ఉన్నవారు తమ అధికారులవల్ల మాటపడకుండా జాగ్రత్తగా మెలగటం అవసరం కోర్టు వ్యవహారాల్లో రాజీపద్ధతిని అనుసరించడమే ఉచితం స్పెక్యులేషన్ ప్రమేయంలో లాభించదు

### ధనుస్సు

(మూల పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1, డిసెంబరు 15 నుండి జనవరి 13వరకు)

అనేక విషయాల్లో మీ అంచనాలు తారుమారు అవుతాయి పరిస్థితులు పోత్సాహకరంగా ఉన్నట్లు కనిపించినా మీరు తలపెట్టుకున్న పనుల ప్రయోజనాన్ని గురించి పూర్వాపరాలు లెక్కించిన మీదటనే కార్యరంగంలోనికి దిగడం మంచిది మీకు సంబంధించిన ముఖ్య విషయాలన్నింటిలోనూ మీ సన్నిహితమిత్రుల సలహాను పాటించి వ్యవహరించడం శ్రేయోదాయకం మీ ఆర్థిక పరిస్థితి ఈ వారంలో మీకు సామాన్యమైన తృప్తినిమాత్రమే అందజేయగల్గుతుంది ఈ వారమంతా ఏదో రీతిగా మీ చేతికి డబ్బు అందుతూనే ఉన్నప్పటికీ, ఖర్చులు చాలా హెచ్చుగా ఉన్నందున మీ రేపటి మిగుల్చుకొనే పిలుందదు మీకుటుంబ పరిస్థితులు మీకు మనశ్శాంతినీ ఉత్సాహాన్నీ అందజేయగలవిగానేఉంటాయి మీవృత్తులు వ్యాపారాలలో ఏవో చిక్కుపరిస్థితులు ఎదురౌతూనే ఉంటాయి కోర్టు వ్యవహారాలు స్పెక్యులేషన్ ఈ వారంలో ఏకొంతయినా అనుకూల ఫలితాలనే ఇవ్వగల్గుతాయి

### మకరం

(ఉత్తరాషాఢ, 2 3 4 శ్రవణం, ధనిష్ఠ 1,2, జనవరి14నుండి ఫిబ్రవరి 14వరకు)

మూతనోద్యోగాలకై మీరు చేసున్న ప్రయత్నాలు ఏకొంతయినా అనుకూలతలో ఫలితాల నీయగలవిలున్నది వృత్తులు వ్యాపారాలు కూడా త్వరితమైన అభివృద్ధిని సాధింపగల్గుతాయి మీరీవారంలో తలపెట్టుకున్న కార్యక్రమాలు చాలా భాగం విజయవంతమే కాగల్గుతాయి ఉన్నత స్థాయిగల మీ మిత్రుల సహాయ సహకారాలు మీకు పూర్తిగా లభిస్తాయి కాని మీరు మీ ఆశయసిద్ధికై నిర్విరామంగా కృషి చేయవలసియుంటుంది మీ ఆరోగ్యస్థితి ఈ వారంలో మీకు సామాన్యమైన తృప్తిని మాత్రమే అందజేయగల్గుతుంది ఈ వారమంతా మీ చేతికి ఏదోరీతిగా డబ్బు అందుతూనే ఉంటుంది కాని ఖర్చులు చాలా హెచ్చుగా ఉన్నందున మీరేమీ మిగుల్చుకొనేవిలుందక పోవచ్చు మీకుటుంబసభ్యులకు వ్యకుల ఆరోగ్యం విషయంలో మీరు తగుశ్రద్ధ వహించడం అవసరం మీరీ వారంలో తలపెట్టుకున్న ప్రయాణాలు శుభమీద పయోజనాన్ని సాధించి పెట్టే విలున్నది కోర్టు వివాదాలలో తొందరపాటు నిర్ణయాలు కూడదు

### కుంభం

(ధనిష్ఠ 3 4, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3 ఫిబ్రవరి 15 నుండి మార్చి 14 వరకు)

మీరీవారంలో తలపెట్టుకున్న ప్రయాణాలను వాయిదా వేయడమే మంచిది పనుల విషయంలో మీరు కొత్తగా ఏ ప్రయత్నాలు చేసినా ప్రయోజనకరం కాకపోవు మీకు అనేక విధాలుగా సహాయపడగల మిత్రులు కొందరున్నా వారు ప్రస్తుతంలో మీకు అందుబాటులో ఉండరు మీ వృత్తులు వ్యాపారాలలో కొన్ని చిక్కు పరిస్థితులు ఏర్పడినప్పటికీ వాటిని పరిష్కరించి ముందుకు సాగే అవకాశం ఏర్పడుతుంది మీకు సంబంధించిన అన్ని విషయాలలో మీరు ఎంతో నిగ్రహంతో వ్యవహరించడం అవసరం మీ ఆర్థికస్థితి ఈ వారంలో మీకంతగా సంతృప్తినియలేక పోవచ్చు ఏదో రీతిగా మీ చేతికి డబ్బు అందుతూనే ఉన్నప్పటికీ అంతకన్నా ఖర్చులుచాలాహెచ్చుగా ఉండటంవల్ల మీరు ఆందోళన చెందుతారు మీకుటుంబ పరిస్థితులు కూడా మీకు మనశ్శాంతినీ ఉత్సాహాన్నీ దేకూర్చలేక పోవచ్చు మీ పిల్లల ఆరోగ్యం విషయంలో తగు శ్రద్ధ వహించడం అవసరం

### మీనం

(పూర్వాభాద్ర 4 ఉత్తరాభాద్ర రేవతి మార్చి 15 నుండి ఏప్రిల్ 14 వరకు)

మీ ఆర్థిక పరిస్థితి మీరీవారంలోసామాన్యమైన తృప్తిని మాత్రమే అందజేయ గల్గుతుంది ఈ వారమంతా మీచేతికిఏదోరీతిగా డబ్బు అందుతూనేఉంటుంది కాని ఖర్చులు చాలా హెచ్చుగా ఉండటంవల్ల మీరు ఆశించినంత మొత్తాన్ని నిలువచేసుకొనే వీలుండకపోవచ్చు మీ కుటుంబ పరిస్థితులు సర్వసాధారణంగా మీకు మనశ్శాంతినీ, ఉత్సాహాన్నీ అందజేయగలదిగానేఉంటాయి కాని గురు శుక్రవారాలలో మీరుండువర్గంలో ఏవో ముఖ్య విషయాలపై తగాదాలు ఏర్పడే ప్రమాదంఉంది మంగళ బుధ వారాలలో మీరు తలపెట్టుకున్న పనులు కొన్నియిలా విజయవంతం కాగలవిలున్నది కాని మీరు మీ ఆశయసిద్ధికై ఎంతో శ్రమించి పనిచేయవలసి యుంటుంది మీ మిత్రుల సహకారం లభించడం సాధ్యంకాకపోవచ్చు మీ వృత్తులు వ్యాపారాలు అభివృద్ధి కరంగానే సాగిపోతాయి ఉద్యోగస్థులు ఉన్నతాధికారుల మెప్పును పొందగలరు కోర్టు వ్యవహారాలలో అనుకూల ఫలితాలే లభిస్తాయి

## రాష్ట్ర అకాడమీల సమీక్ష కమిటి నివేదిక నవంబర్‌లో సమర్పణ

మద్రాస్, జూలై 14

ఆంధ్రప్రదేశ్‌లోని మూడు అకాడమీల కార్యకలాపాలను సమీక్షించడానికి రాష్ట్రప్రభుత్వం ఏర్పరచిన కమిటి నవంబర్ 10వ తేదీనాటికి తన నివేదికను అందజేయగలదని కమిటి అధ్యక్షుడు పార్లమెంటు సభ్యులైన వి శంకరగౌడ తెలిపారు

ఈకమిటిని ప్రభుత్వం గత ఆగస్టులో ఏర్పాటు చేసింది ఇది ఇంతవరకు విశాఖపట్టణం విజయవాడ మద్రాసులను సందర్శించి 150మంది ప్రముఖులను ఇంటర్వ్యూ చేసినది అకాడమీల నిర్వహణ గురించి వారి అభిప్రాయాలు గమనించినది

మద్రాస్‌లో ఈకమిటి నాలుగు రోజులు సమావేశమై ప్రొఫెసర్ సి పాండురంగారి డాక్టర్ వి రాఘవన్ డాక్టర్ (కుమారి) రుక్మిణి అరుండేల్, చక్రవర్తి వి నాగయ్య బాలమురళీకృష్ణ మొదలగువారి అభిప్రాయాలను గమనించినది ఇది వరంగల్‌లో ఆగస్టు 25 26 తేదీలలో సమావేశమవుతుంది తర్వాత హైదరాబాద్‌లో సమావేశం అవుతుంది

## తుంగభద్ర నదిలో పడవ ప్రమాదం: తొమ్మిది మంది మృతి

కర్నూలు జూలై 14 పిటిఐ)

ముగ్గురు మహిళలు ఇద్దరుపిల్లలతోసహా మొత్తం తొమ్మిదిమంది ప్రయాణం చేసున్న పడవ ఇక్కడికి ఇరవైమైళ్ళ దూరంలో తుంగభద్ర నదిని తాటుతూఉండగా మునిగిపోయింది వారితోపాటు ఈ పడవలోఉన్న నలభై గొర్రెలు కూడా మునిగిపోయినవి

ఈ గొర్రెలను తీసుకొని అవతలగట్టున మహబూబ్‌నగర్ జిల్లాలోని గ్రామానికి వెడుతుండగా పాతానిలోట సమీపంలో ఈ ప్రమాదం సంభవించింది

## కొలంబియా సంస్థ ఉద్యోగి మృతదేహం అప్పగింత

న్యూఢిల్లీ, జూలై 14 (యు ఎన్ ఐ)

గత ఆదివారంనాడు కారు ప్రమాదంలో మృతిచెందిన కొలంబియా బ్రాడ్‌కాస్టింగ్ సిస్టమ్ సౌండ్ రికార్డింగ్ అసిస్టెంట్ కుమారి పాట్రీషియా మృతదేహాన్ని శక్కడ పెంచి రాయబార కార్యాలయ అధికారికి అప్పగించారు కుమారి పాట్రీషియా పెంచిజాతీయురాలు

## 'ఇకరాష్ట్ర సమైక్యత కొనసాగడం అసాధ్యం'

### దీక్షిత్ ప్రకటనపై తెన్నేటి, లచ్చన్న విమర్శ

విశాఖపట్టణం జూలై 14 (యు ఎన్ ఐ)

తెలంగాణాకు రక్షణలు లేకుండా ఆంధ్ర ప్రదేశ్ సమస్యను పరిష్కరించవద్దనే కేంద్ర హోమ్‌మంత్రి దీక్షిత్ ప్రకటనను జె ఆంధ్ర వంట్ నాయకులు తెన్నేటివిశ్వనాథం, గొలుబర్చన్న సరాలు తీసేశారు

"తెలంగాణాకు రక్షణలు కొనసాగించకుండానే ఆంధ్ర-తెలంగాణా సమస్య" త్వరలోనే పరిష్కరించుకోవచ్చునని పార్లమెంటరీ వ్యవహారాల సమావేశంలో శ్రీ దీక్షిత్ అన్నట్టు తెలిసింది

సమైక్యరాష్ట్రాన్ని కొనసాగించవచ్చనే శ్రీ దీక్షిత్ భావిస్తూంటే "ఆయన ఏదో ఊహాలోకంలో విహరిస్తున్నారు"ని చెప్పవలసిఉంటుందని శ్రీయుతులు తెన్నేటి, లచ్చన్న నేడు వ్యాఖ్యానించారు

కాంగ్రెస్ వాదులతోసహా వివిధ తరగతుల ప్రజలు రాష్ట్రవిభజనకు అనుకూలంగానే నిర్ద్వంద్వంగా తమ అభిప్రాయంఖరా

## గుజరాత్ నాయకత్వ సమస్య

(1వ పేజీ తరువాయి)

కొన్నారు

వోటింగ్ జరగవలసిందేనని తిరుగుబాటు వర్గీయులు కోరగా సమస్యను అధిష్ఠాన వర్గానికి నివేదించాలని అధికారవర్గంవారు కోరారని తెలుస్తున్నది

ఒక్కవోటు మెజారిటీతో శ్రీ పిఎం నెగ్గినా తాము అంగీకరించగలమని శ్రీ చిమన్‌భాయ్ పటేల్ విలేకరులతో అన్నారు

ఎవరు నాయకుడుగా ఎన్నికైనా తాము, తమ అనుయాయులు మనస్ఫూర్తిగా బలపరచగలమని ఇరువురు అభ్యర్థులు తనకు హామీ ఇచ్చినట్టు శ్రీ స్వరణ్ సింగ్ పేర్కొన్నారు

ఏకీభావం కుదరనందున రహస్యబాలట్ ద్వారా వోటింగ్ జరపించవలసిందని పలువురు శాసన సభ్యులు కోరిన విజ్ఞప్తులకు తాను నిర్ణయానికి వచ్చినట్లు ఆయన అన్నారు

ముందుగా అభ్యర్థుల పేర్లెంతకు ప్రతిపాదించడం జరగలేదు అని ప్రశ్నించగా, సభ్యులందరికీ, నాయకుడుగా ఎవరిని ఎంపిక చేసుకోవాలనే విషయంలో విభిన్న అభిప్రాయాలున్నాయనీ, అందులో ఎవరైనా తమకిష్టమైనవారిపేరు సూచించకుండా తానెలా ఆపగలననీ ఆయన అన్నారు

అసెంబ్లీ స్పీకర్ మినహా పార్టీ సభ్యులందరూ వోటుచేశారు పదవినుండి వెడలొంగుతున్న శ్రీ ఓరూకూడా వోటు చేశారు

వోటింగ్ 8 గంటలసేపు పట్టింది.

## కుమార్‌వాడి మహాకాళి పూజాకమిటి కార్యవర్గం ఎన్నికలు

హైదరాబాద్, జూలై 14

కుమార్‌వాడి మహాకాళి పూజా కమిటి సభ్యులు 12నశ్రీ బాణయ్యఅధ్యక్షతనసమావేశమై అధ్యక్షుడుగా శ్రీ బి. రాములును, ఉపాధ్యక్షుడుగా శ్రీ ఎ సత్యనారాయణను శ్రీ డి జంగయ్యను ప్రధాన కార్యదర్శిగా శ్రీ డి ప్రకాశ్‌రావును ఎన్నుకున్నారు సహాయ కార్యదర్శులుగా శ్రీయుతులు సి దనకక్రం ఎ సత్యనారాయణ, పి సత్యనారాయణ, వై శంకర్, ఎం పెంటయ్య కోశాధికారిగా శ్రీ పి దయానంద్, సహాయాధికారిగా శ్రీ బాణయ్య ఎన్నికైనారు.

## 'ఐంద్రజాలికుని' పరాభవం

కోటికోడ జూలై 14 (యు ఎన్. ఐ)

వారా పత్రికలో వారాల కిత్రితనను కొన్ని రోజుల ముందుగా జోస్యం చెబుతూ అన్న ఒక ఐంద్రజాలికుడు ఇక్కడ పరాభవ మయ్యాడు

డాక్టర్ ఎ కాసినో అనే ఐంద్రజాలికుడు ఆంధ్ర ప్రదేశ్‌కు చెందిన వాడనీ, ఐతే ఇప్పుడు జాంబియా పౌరుడనని చెప్పుకున్నాడు

ఈ నెల 5వ తేదీన ఆయన విలేకరుల గోష్ఠిలో మాటాడుతూ వారంరోజుల తర్వాత అనగా ఈ నెల 12వ తేదీ రెండు ఇంగ్లీషు పత్రికలు రెండు మళయాళం పత్రికలు ప్రకటించే శీర్షికలను ఒక కాగిత మీద వాసి ఇచ్చాడు.

ఆ కాగితాన్ని సీలు వేసిన కవరులో భద్రపరచి, కవరుపై కొందరు విలేకరుల సంతకాలను తీసుకుని కవరును కలెక్టరు సంతకాన్ని తీసుకుని కవరును కలెక్టరు ఇచ్చారు

కాసినో మొన్న ఉదయం కలెక్టర్ నివాసానికి వెళ్ళి ఆ కవరును ఇవ్వమని కోరగా, కలెక్టర్ నిరాకరిస్తూ, వారం రోజుల క్రిందట పత్రికా ప్రతినిధుల సమావేశానికి హాజరైన విలేకరుల సమక్షంలోనూ తమే కవరును ఇస్తామన్నారు కలెక్టర్ ఆ విలేకరులకు కబురు పెట్టి రప్పించారు ఆ తర్వాత కవరు తీసుకున్న ఐంద్రజాలికుడు రహస్యగా దూడాలని చెబుతూ కవరులో సహా మరో గదిలోకి వెళ్ళాడు ఎంతసేపటికీ అతను వెలుపలికి రానందున, విలేకరులు విలవగా, దింపిన కాగితంలో ఐయకుడు వచ్చి తన జోస్యం తప్పినట్టు ఒప్పుకున్నాడు తమిళనాడులోను, మరికొన్ని రాష్ట్రాలలోను తన విద్యను విజయవంతంగా ప్రదర్శించినట్టు అతను చెప్పాడు

## నిరుద్యోగ నిర్మూలన కమిటి సిఫారసుల పరిశీలన

### వివిధ మంత్రిత్వశాఖల కమిటి ఏర్పాటు

న్యూఢిల్లీ జూలై 14 [యు ఎన్.ఐ]

నిరుద్యోగం పై భగవతకమిటి నివేదికను పరిశీలించడానికి ఏనిమిదిమంది సభ్యులతో వివిధమంత్రిత్వశాఖల కమిటిని ప్రణాళికా సంఘం ఏర్పాటుచేసినది ఈ కమిటి సిఫారసుల అమలుకై ఆర్థికంగా కలిగే భారాన్ని పరిశీలించగలదు ప్రాధాన్యక్రమంలో నిరుద్యోగ నిర్మూలనపథకాలను సూచించగలదు ఐదవ ప్రణాళికలో ఉద్యోగకల్పన విధానాన్ని సూచించే ఈ కమిటికి ప్రణాళిక సంఘం జాయింట్ సెక్రటరీ ఎం కె కెనాయర్ నాయకులుగా ఉంటారు

## తమిళనాడు నుండి తస్కరించిన విగ్రహాలు కేరళలో స్వాధీనం

### ఒకని అరెస్టు

కొటాయం, జూలై 14 (యు ఎన్ ఐ)

తమిళనాడులోని గూడలూరు గ్రామ దేవాలయం నుండి తస్కరించిన రెండు విగ్రహాలను తమిళనాడు పోలీసులు నేడు స్వాధీనం చేసుకున్నారు వీటి విలువ 25 వేల రూపాయలు

తమిళనాడుకు చెందిన కథరాయన్ అనే వ్యక్తి కేరళకు చెందిన మరొక వ్యక్తి కలిసి గత జూన్ మాసంలో ఈ దేవాలయం నుండి నరనకృష్ణ తిరుమగయాల్వార్ విగ్రహాలను దొంగిలించినట్టు పోలీసులు చెప్పారు

కథరాయన్‌ను పోలీసులు అరెస్టు చేసారు ఆయన చెప్పిన సమాచారం మేరకు కేరళలోని ఒక ప్రదేశం నుండి పోలీసులు ఈ విగ్రహాలను స్వాధీనం చేసుకున్నారు

## ఇంటర్మీడియెట్ పరీక్ష తప్పినవారికి పై మార్కులకై విజ్ఞప్తి

హైదరాబాద్, జూలై 14 (యు ఎన్ ఐ

గత ఇంటర్మీడియెట్ పరీక్షలో మొదటి సన్ మార్కులు ఇవ్వకపోవడంవల్ల చాలామంది విద్యార్థులు తప్పారని ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని మామూలుగా ఇచ్చే ఏడు పై మార్కులు వేయించి కొద్దిలో తప్పిన విద్యార్థులు పై చదువులకు వెళ్ళే అవకాశం కల్పించాలని తెలంగాణ విద్యార్థి సమితి విజ్ఞప్తి చేసింది

సమితి అధ్యక్షుడు గవర్నర్ సలహాదారు శ్రీ సరీన్‌కు, విద్యాశాఖ కార్యదర్శి శ్రీ ఎం వి రాజగోపాల్‌కు విజ్ఞప్తిచేసారు తెలంగాణ విద్యార్థులకు న్యాయం చేకూర్చాలని కోరారు.

# ఆంధ్ర తెలంగాణా ప్రజలను బలవంతంగా కట్టిపెట్టరాదు

## ప్రధాని ఇందిరకు తెన్నేటి అభ్యర్థన

(ఆంధ్రభూమి విలేకరి)

కరీంనగర్, జూలై 14

ఆంధ్ర తెలంగాణా ప్రజలలో అత్యధిక సంఖ్యాకులు వేర్పాటునే కోరుతున్నారని వేరుబడి పోవాలనుకున్న రెండు వర్గాల వారిని వారి ఇష్టానికి వ్యతిరేకంగా కలిపి ఉంచటంవల్ల ప్రయోజనం ఉండదని పత్యేక రాష్ట్రవాది శ్రీ తెన్నేటి విశ్వనాథం ఇక్కడ ఒక పత్రలో అన్నారు ఈ సభకు శ్రీ బి ముక్తదరిది అధ్యక్షత వహించారు

శ్రీ తెన్నేటి తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ ఇందిరాగాంధీ, ప్రజాస్వామ్య పరిరక్షకురాలుగా పేరుగడించి కూడా ఆంధ్ర తెలంగాణా విషయంలో ప్రజాస్వామ్య పద్ధతికి విరుద్ధంగా ప్రవర్తించటం శోచనీయమని అన్నారు ఇంతవరకు తెలంగాణలో జరిగిన ఆందోళన మధ్యాంతర పార్లమెంట్ ఎన్నికలలో తెలంగాణాలో పలితాలు ఇటివల ఆంధ్రలో జరిగిన ఉద్యమం ఇవన్నీ చూసి అయినా ప్రజలు వేర్పాటునే కోరుతున్నట్లు ఇందిరాగాంధీగారు గుర్తించలేదా? అని ఆయన ప్రశ్నించారు

ప్రజల అభిమతాన్ని ప్రధాని గౌరవించి తెలుగు ప్రజల కోరిక నెరవేర్చాలని ఆయన అభ్యర్థించారు ఆంధ్ర తెలంగాణా రాష్ట్రాల వేర్పాటు తప్ప తెలుగు ప్రజలు మరే పరిష్కార మార్గాన్ని ఆమోదించజాలరని స్పష్టంచేశారు

ఇరు ప్రాంతాలవారు తమ అభిప్రాయం నెరవేర్చుకోవడానికి కేంద్రంపై ఒత్తిడి తెస్తున్నారు ప్రధాని తన నిర్ణయాన్ని ప్రజలపై రుద్దడం అధర్మం ఇదికాక ప్రధాని సంప్రదింపుల నిమిత్తం సమస్యతాలూదులనే పిలుస్తున్నారు కాని వేర్పాటు వాదులను మరచిపోతున్నారు 18వ తేదీలోగా ఆంధ్ర రాష్ట్ర విభజనకు ప్రధాని ఆమోదించని పక్షంలో తర్వాత జరిగే పరిణామాలకు వారే బాధ్యత వహించవలసి ఉంటుందని ఆయన హెచ్చరించారు

శ్రీ గొలుబర్చన్న ప్రసంగిస్తూ ఆంధ్ర ప్రదేశ్ సమైక్యంగా పుండటం వల్ల ఇక ప్రయోజనంలేదని, రెండుగా విడిపోతే రెండు ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయని ప్రజలు గమనించాలని పిలుస్తున్నారు చిన్న రాష్ట్రాలు అభివృద్ధి చెందుతామనడానికి నిదర్శనం పంజాబు హరియానా రాష్ట్రాలేనని ఆయన అన్నారు

ఇదిగాక స్వార్థపరులైన సమైక్యతావాదులు మాటలనే ప్రధాని ఆలకిస్తున్నారు కాని ప్రజల అభీష్టం నెరవేర్చలేక పోతున్నారని అర్థన్న విమర్శించారు ప్రజల అభీష్టం వెంటనే నెరవేర్చి ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించాలని ఆయన ప్రధానికి విజ్ఞప్తి చేసారు కార్యక్రమ సమన్వయ ద్వారా ఆంధ్ర తెలంగాణా రాష్ట్రాలను సాధించగలనికి జె ఆంధ్ర, జె తెలంగాణా వంటి ఏర్పడినట్లు ఆయన వివరించారు

తెలంగాణా ప్రజలకు ఆమోదయోగ్యమైన ఏకైక పరిష్కారం తెలంగాణా రాష్ట్రం ఏర్

# చిత్రభూమి

## రాయికి మరో అంతర్జాతీయ అవార్డు తెచ్చిన 'అశనిసంకేత్'

అంతర్జాతీయ చలన చిత్రోత్సవాలలో తలమానికమైనదిగా భావించబడే బెర్లిన్ చలన చిత్రోత్సవంలో మొన్న సత్యజిత్ రాయ్‌ను ఉత్తమ దర్శకుడిగా మొన్న "స్వర్ణభల్లూకం" లభించినది. "అశని సంకేత్" అనే చిత్రానికిగాను ఆయనకు ఈ అవార్డు లభించినది.

రాయ్‌కు అంతర్జాతీయ అవార్డులు లభించడం కొత్తేమీకాదు. 1959 1965లో ఆయనకు దర్శకత్వానికే రజత భల్లూకాలు లభించినవి వెనిస్‌లో 'అపరాజితో' చిత్ర దర్శకుడుగా ఆయనకు స్వర్ణ సింహము లభించినది కేన్స్‌లో ఆయన "పథేర్ పాంచాలి"కి ప్రత్యేకబహుమతి లభించినది.

రాయ్ దర్శకత్వం వహించిన చిత్రాలలో "అశని సంకేత్" (పిడుగు పడిన సంకేతము) 1973వది. విభూతి బెనర్జీ రాసిన అదే పేరుగల నవల ఆధారంగా ఆయన ఈ చిత్రాన్ని నిర్మించాడు. 45 రోజుల షూటింగ్‌లో రాయ్ ఈచిత్రాన్ని నిర్మించాడు

మాటకన్న దృశ్యానికి ఎక్కువ ప్రాధాన్యమిస్తూ కథ చెప్పడం రాయ్ పద్ధతి. అందుకే ఆయన చిత్రాలు అన్నీ విమర్శి చెప్పితేనేగాని అర్థం చేసుకోలేని సామ్యమును బాగా ఆకర్షించకపోవచ్చు సుందర దృశ్యాలు అవి పూర్తి సంతృప్తినిస్తాయి.

అశనిసంకేత్‌లో రాయ్ దైలాగులు వాడినా తన మామూలు పద్ధతిని విడనాడ లేదు. పట్టణవాసులైన నాగరికుల పాత్రల భావాలను చెప్పడానికి మాటలు విరివిగా వాడారు అలాగే రంగులను కూడా ఉపయోగించుకున్నారు. మామూలుగా తెలుపు నలుపు చిత్రాలే భావవ్యక్తీకరణకు మంచి మాధ్యం అని ఆయన భావం. ఈచిత్రంలో రంగులు అందుకు బాగా తోడ్పడతాయి. గమనిక రంగుల విలువ వాడారు.

"అశని సంకేత్" బెంగాల్‌లో వచ్చిన కైంధలికి సంబంధించిన కథఅని అనవచ్చు అంటే కరువు దీనిలో కథావస్తువు కాదు. ఆహారం దొరకక ఒక వ్యక్తి మరణించడంతో రాయ్ చిత్రం ముగుసుంది. ఆ తర్వాతి కరువుకాటకాలు ప్రారంభమవుతాయి. కాని రాబోయే ప్రమాదాన్ని సూచించడం, పిడుగుపాటు సంకేతాన్నందివ్వడం మాత్రమే ఆయన చేశారు.

దీన్ని చెప్పడానికి రాయ్ సంప్రదాయ సినిమాలో మాదిరిగా గోరంతను కొండంతా చేసి చూపే పద్ధతిని అవలంబించలేదు నాలుగు చెప్పవలసిన చోట ఒకటి చెప్పి ఊరికున్నారు అంటే ఎంతో సుందరంగా చూపారన్నమాట. దానినే కళాత్మకమైన చిత్రీకరణ అన్నారు బెర్లిన్ చిత్రోత్సవ న్యాయమూర్తులు అవార్డు నిచ్చారు

చుట్టూ సర్వసమృద్ధి పంటలు బంగారం గా ఉన్నాయి మధ్యలో లేమిలో జీవనం మరణిస్తున్నారు అదేలా సంభవమో రాయ్ దీనిలో చూపారు 100 నిమిషాలపాటు సాగే ఈ కథలో సౌమిత్ర చటర్జీ కథానాయకుడు పల్లెటూరి బ్రాహ్మణుడు కుంవిద్య బాగా తెలిసినవాడుకాదు కాని కుల వృత్తిని విడాయిస్తున్న వ్యక్తి బాలా గొప్ప నటన ప్రదర్శించాడు ఈ చిత్రం ఇతర వ్యాపార రీత్యా ప్రదర్శించడానికి విడుదల కాలేదు

## మళయాళం 'పునర్జన్మ' తెలుగులో నిర్మాణం

మళయాళ భాషలో మనవిజయాన్ని సాధించిన "పునర్జన్మ" ఆధారంగా నిర్మిస్తున్న శ్రీ కాశేశ్వరి ఎంటర్ ప్రైజెస్‌వారి చిత్రానికి దర్శకత్వం వహిస్తున్న వి. ఎస్. లోస్ దర్శకులగా సముకులు, "శ్రీ బాపు స్కూల్ ఆఫ్ థాట్" విద్యార్థి.

లోస్ దర్శకత్వంలో ఈ చిత్రం షూటింగ్ కార్యక్రమం జూన్ 19వ తేదీన పారంభమై 28వ తేదీతో ముగిసింది

విజయాగార్డెన్స్‌లో జరిగిన పారంభోత్సవ కార్యక్రమంలో బాణిశ్రీ క్లాప్‌కొట్టగా, సుందర్‌లాల్‌నహతా స్విచ్ ఆన్ చేశారు. విజయాగార్డెన్స్‌లో రెండుపాటల చిత్రీకరణతోపాటు ఆపరేట్ డోల్లో మరికొన్ని దృశ్యాలు చిత్రీకరించారు.

సంభాషణలు: ముళ్ళపూడివెంకటరమణ పాటలు: ఆరుద్ర, దేవులపల్లి కృష్ణశాస్త్రి వాటాలు సంగీతం: పుహళేంది, కెమెరా: కె.యస్. ప్రకాశ్, కళ: శ్రీ కళాధర్, ఎడిటింగ్: శ్రీ కోటగిరి గోపాలరావు, నిర్మాత: వి. చక్రధరరావు. విడుదల: రాజశ్రీ.

శ్రీవాణి కంబైన్స్‌వారి "స్నేహబంధం"లో జమున కృష్ణ ఈ చిత్రం 20వ తేదీన అన్నపూర్ణ ఫిలింస్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా విడుదలవుతుంది

## మాస్కోకు భారత చలనచిత్ర ప్రతినిధివర్గం ప్రయాణం

మాస్కోలో జరిగే ఎనిమిదవ అంతర్జాతీయచలనచిత్రోత్సవంలో పాల్గొనేనిమిత్తం రేడియో సమాచారశాఖ సహాయ మంత్రి శ్రీ ఐ. కె. గుజ్రాల్ నాయకత్వంలో 10వ తేదీ ఉదయం మాస్కోకు ఒక ప్రతినిధి వర్గం వెళ్ళింది. ప్రతినిధివర్గంలో ఇతర సభ్యులు: అడూర్ గోపాలకృష్ణ ("స్వయంవరం" దర్శకులు) మరు ("స్వయంవరం" చిత్రంలో నాయకపాత్రధారి) పిల్లూ విభాగం అదనపు కంట్రోలుకు జగత్ మురారి

ఈ చలన చిత్రోత్సవంలో జరిగే పోటీ చిత్రాల ప్రదర్శనకు "స్వయంవరం" అనే మళయాళ కథాచిత్రమూ పిల్లూ విభాగం నిర్మించిన "అరుణాచల్" అనే డాక్యుమెంటరీ చిత్రమూ అధికారిక ఎంట్రీలుగా ఎంపికయ్యాయి

"వరీబీ" "అనుభవ" "స్వీకార్" "ఏక్ అధూరీ కహానీ" అనే హిందీ కథా చిత్రాలనూ "నిమంత్రణ్" అనే బెంగాలీ చిత్రాన్నీ కూడా ఈ చలన చిత్రోత్సవంలో ప్రదర్శిస్తారు.

పత్యాత నిర్మాత సుభ్‌దేవ్ బ్యాయ విడ్డేవగా చలన చిత్రోత్సవానికి హాజరవుతారు.

జూలై 28వరకూ సాగే ఈ చిత్రోత్సవంలో 80కి పైగాదేశాలు పాల్గొంటున్నాయి ఇంకవరకూ ఏ ఇతర అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలోనూ అన్నిదేశాలు పాల్గొన లేదు.

పోలియట్ పత్రికా రచయితలు విదేశీ పత్రికా రచయితల దాదాపు 600 మంది ఈఉత్సవ వార్తలను సేకరించి వెలువరిస్తారు

చాలామంది సుప్రసిద్ధ నటీనటులు, ప్రొడ్యూసర్లు, డైరెక్టర్లుమాస్కోకు వస్తారు వారిలో కొందరు మాస్కోకు రావడం ఇదే ప్రథమం కూడా సుప్రసిద్ధ ఇటాలియన్ నటి అయిన గినా లొలోబ్రిగిడా, ఈపారి ఉత్సవ గ్రాండ్‌జ్యూరీలో పనిచేయడానికి ఆహ్వానింపబడారు.

ఈ మాస్కో చలన చిత్రోత్సవంలో మూడు అంతర్జాతీయ జ్యూరీలు వుంటాయి. అవన్నీ కూడ ప్రాతినిధ్య ప్రాతిపదిక మీద ఏర్పాటు చేయబడతాయి. కథా చిత్రాలకు ఏర్పాటు చేయబడే గ్రాండ్‌జ్యూరీలో పైన పేర్కొన్న లొలోబ్రిగిడా గాక సుప్రసిద్ధ జపాను నటుడైన తొషిరో మిఫ్యూన్, పోలిష్ డైరెక్టరు అయిన జెర్జి హఫ్‌మన్, బల్గేరియన్ ఫిలిం నిర్మాతల యూనియన్ అధ్యక్షులైన క్రిస్టో క్రిస్టోవ్, అమెరికన్ ఫిలిం డైరెక్టరు అయిన జార్జి స్టీవన్స్ కూడా సభ్యులుగా ఉంటారు.

బాలల చిత్రాల జ్యూరీలో ఇటాలియన్ రచయిత గియాని రొడారి, బిట్టనులోని అంతర్జాతీయ బాలల చలనచిత్ర కేంద్రం అధ్యక్షులు హెన్రీగెడ్డెన్ మొదలైన సుప్రసిద్ధులుండారు

బాలల చలన చిత్రాలు బహుమతులు పొందిన చిత్రాలు మాస్కోలోని ఉత్తమ సినీథియేటర్లలో ప్రదర్శింపబడతాయి ఈ ప్రదర్శనలు ఈ చలనచిత్రోత్సవ సందర్భంగా ప్రత్యేకించి ఏర్పాటు చేయబడుతున్నాయి.

* * *

## సినిమాల్లో నైతిక విలువలు

ఫ్రాన్స్‌లోని టామ్‌బెరి అర్బ్రిబవర్ ఫ్రాన్స్‌లోని సినిమాల్లో నైతిక విలువలమీద పరిశోధన జరపాలన్న ఆలోచన వచ్చి ఫలితంగా ఓ 400 సినిమాలు చూశారు. ఆ సినిమాలు 810 హత్యలతో 2 వేల నేరాలు 74 బ్లాక్‌మెయిల్ కేసులు, 48 ముష్టి యుద్ధాలు, 14 ఘోరరీ కేసులు, 84 బందాల కేసులు, 505 విడాకులు, 500 మానభంగాలు ఉన్నాయని తేల్చారు.

## 'డాక్టర్ బాబు' చిత్రానికి తుది మెరుగులు

రవీంద్రా ఆర్ట్‌పిక్చర్స్‌వారి 'డాక్టర్ బాబు' దాదాపు పూర్తయింది. ఇంకో నాలుగైదు రోజులపని మిగిలిందని నిర్మాత తమ్మారెడ్డి కృష్ణమూర్తి తెప్పారు. తెలుగు చలనచిత్ర రంగంలోని విజయవంతమైన చిత్రాలే నిర్మించిన బాలాకొద్దిమందిలో శ్రీ తమ్మారెడ్డి కడచూరి ఒకరు కార్యదీక్ష పట్టుదల, క్రమశిక్షణ గల కృష్ణమూర్తి స్వయంకృషిపట్ల పముఖ స్థానాన్ని పొందినారు

ప్రస్తుతచిత్రంలో శోభన్‌బాబు జయలలితలను, నాయకనాయికలుగా పెట్టుకున్నారు ఒక పత్రికమైనయితివృత్తాంతిసుకున్నారు

విజ్ఞానం సాధించేది-కేవలం డబ్బు సంపాయించడంకోసం అనే అభిప్రాయం గల ఆధునిక యువతి...

మరి సంపాయించిన విజ్ఞానం స్వార్థికోసం-స్వప్రయోజనాలకోసం కాకుండా పరమార్థానికి ఉపయోగపడాలనే ఆదర్శం కలుగుతున్న కథానాయకుడు

డాక్టర్ అయిన కడుకు పెద్ద హోదాను అందుకుని రెడునెలలు డబ్బు సంపాయిస్తే చూడాలనే అభిలాషగల తండ్రి...

బిడ్డలు తమంత అయి ఆర్థికంగా వాళ్ళ దారిని వాళ్ళని పోనివ్వటం మంచిదనే అభిప్రాయంగల తల్లి...

తను చెయ్యని నేరానికి శిక్షపొంది-గజదొంగగా మారిన అభాగ్యవంతుడు...

తదితరులతో గొంతులుకోసే తనుతేసిన నేరాలను అమాయకులమీద రుద్ది వారి సర్వనాశనానికి కారకుడయిన గోముఖ వ్యాఘ్రుడు

యువదర్శకులు - లినన్‌బాబు దర్శకత్వంలో తుదిరూపు దిద్దుకుంటున్నది

శోభన్‌బాబు, జయలలిత కాక విజయలలిత జి వరలక్ష్మి, లీలారాణి, యస్ వి రంగారావు గుమ్మడి, రాజబాబు, రాజనాల, అలు రామలింగయ్య, ముక్కామల గోన రామారావు, కె కె శర్మ, జగ్గారావు కాశీనాథ్ తాతా మొదలైనవారు ముఖ్యపాత్రలు ధరిస్తున్నారు స-భాషణలు: మోదుకూరి జాన్సన్ ప్రాణాలు సంగీతం: టి చలపతిరావు కూర్చారు కెమెరా: కన్నప్ప, ఎడిటింగ్ అక్కినేని సంజీవి; నృత్యాలు:చిన్ని సంపత్, కళ: సూరన్న, లక్ష్మీ ఫిలిమ్స్ వారు దీన్ని విడుదల చేస్తారు

పుట్టినిల్లు మెట్టినిల్లులో కృష్ణ చంద్రికళ

## పుట్టినిల్లు-మెట్టినిల్లు

ఎవి ఎంవారా పుట్టినిల్లు-మెట్టినిల్లు సినీ పార్కులాలతోరణ వాడజ్యసిరిమా ప్రేక్షకులు దీనిలో లేందిలేదు మరి మాటాడితే రెట్టి చిన్నాయనాలి కారణం. హీరోలు హీరోయినుకూడా ఇద్దరేసి ఉండం కావచ్చు

ఈ హీరో హీరోయిన్లు పరస్పరం బావా మరదలు వదినా మరదలు ఒక హీరోకి తల్లి ఉండి తండ్రి లేకపోతే మరొక హీరోకు తండ్రి ఉండి తల్లి ఉండదు ఒక అన్నా చెల్లెళ్ళ జంట మితిమీరిన ధనికులైతే మరో అన్నా చెల్లెళ్ళ జంట పూటగడవనిదరిద్రులు హీరో ఇద్దరూ కళాకారులే ఒకాయన గాయకుడైతే మరొకాయన చిత్రకారుడు హీరోయినలో డబ్బున్న ఇంటి ఆడపడుచు పేదరికపు పేట సాటివారిని అవమానిస్తుంది కథనడవటానికి ఎన్ పళాళానికి తోచినమార్గం అదొక్కటే ఇక త్యాగాలు నిష్ఠూరాలు ఒకవంక, పతాలు, పట్టింపులు మరోవంక ముడిపెట్టి ముడిపేస్తూ వెళ్ళారు కథనునికంటె తానేంతిసి పోయాన్నట్టు ఎన్ఆర్ నంబర్ కూడా నిష్ఠూరపు డైలాగులు ఊహకందినవన్నీ ప్రాసి పారేశారు దర్శకుడు పట్టుకూడా పట్టుబిగి పాత్రులా దృశ్యాలన్నీ జొప్పించాడు

అయినా ఇటీవల వస్తున్న ఆర్థంపర్థం లేని చిత్రాల పరంపరలో ఈ చిత్రం పర్వాలేదనిపించే విధంగా శోభన్‌బాబు, చంద్రకళ బాగా నటించారు రాజబాబు ద్విపాత్రాభినయం ఒక ఆకర్షణ తండ్రి పాత్రలో రాజబాబు రేంగిని పూరిగా అనుకరించాడు అది బాగుందికూడా. వెకిలి అరుపులకంటె సున్నితంగా ఉండే హాస్యమే బాగుంటుందని ఆ విధంగా ఆయన రుజువు పరచాడు

ఈ చిత్రంలో మరో ఆకర్షణ సత్యం సంగీతం ఏడు పాటలున్నాయి అన్నీ బాగానే ఉన్నాయి దాశరథి వ్రాసిన తొలిపాట సుశీల గొంతులో మరీ మధురంగా ఉన్నది

ఈ చిత్రాన్ని కొత్తసంస్థ అలిడ్ ఫిలిమ్స్‌వారు ఈ ప్రాంతంలో విడుదల చేశారు

* * *

## శ్రీ బాలాజీ చిత్రం పేరు "ఖైదీ బాబాయ్"

శ్రీ బాలాజీ చిత్ర వారు శోభన్‌బాబు కథానాయకుడుగా ఈస్ట్‌మన్‌కలర్‌లో నిర్మిస్తున్న చిత్రానికి 'పరివర్తన' అన్న పేరు మార్చి "ఖైదీ బాబాయ్" భాయం చేశారు

